28 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 61 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## రాచాల యుగంధర్ గౌడ్‌కి గౌరవ డాక్టరేట్ ప్రధానం

ప్రజా సమస్యలపై 15 ఏళ్లపాటు రాజీలేని పోరాటానికి గుర్తింపుగా గౌరవం

**గోవా వెలుతురు జూలై 27:**
గత పదిహేను ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ, సామాజిక సేవలో విశేషంగా పేరు తెచ్చుకున్న బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారికి గౌరవ డాక్టరేట్ లభించింది.దశనివారం రాత్రి గోవా రాష్ట్రంలో రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో %నూజ% యూనివర్సిటీ ప్రతినిధులు ఈ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుంచి రాచాల యుగంధర్ గౌడ్ గారు సామాజిక సేవ విభాగంలో ఎంపికయ్యారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా రాచాల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నేను చేస్తున్న కార్యక్రమాలను గమనించి, నా సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ఇవ్వటం గర్వంగా ఉందని, ఇది నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. నాకు లభించిన గౌరవానికి దోహదపడిన వనపర్తి జిల్లా ప్రజానీకానికి రాచాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ డిక్లరేషన్ కాదు...
# ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్

- బీసీ ముసుగులో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర
- 5 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించి... ముస్లింలకు 10 శాతం అమలు చేస్తారా?
- తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర జరుగుతోంది
- ఆ విష వృక్షాన్ని అడ్డుకోకుంటే దేశమంతా విస్తరించే ప్రమాదం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం
- లేకుంటే ముస్లిం రిజర్వేషన్లను బీసీ జాబితానుండి తొలగించేదాకా ఉద్యమిస్తాం
- మోదీ కన్వర్టెడ్ బీసీ అయితే... రాహుల్ గాంధీది ఏ కులం? ఏ మతం?చెప్పాలి
- రాహుల్ తల్లి క్రిస్టియన్, తాత ముస్లిం నుండి వేరుపడ్డ పార్శీ మతస్తుడు
- అందుకే హిందుత్వను ధ్వంసం చేస్తామని విషం కక్కుతున్నాడు

### కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ నూతన భవనాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### రూ.23.75 కోట్ల కేంద్ర నిధులతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ యూనిట్

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



**కరీంనగర్ వెలుతురు జూలై 27:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం డిక్లరేషన్ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. "రాష్ట్రంలో 27 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలవుతున్నాయని, అదనంగా బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. అంటే తెలంగాణలోవంద శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబోతున్నారు. అట్లాంటప్పుడు అది బీసీ డిక్లరేషన్ ఎట్లా అవుతుంది? అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే"అని స్పష్టం చేశారు. తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఈ ముస్లిం డిక్లరేషన్ అనే విష వృక్షాన్ని అడ్డుకోకపోతే దేశమంతా విస్తరించే ప్రమాదం ఉందన్నారు. బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించేదాకా ఆ బిల్లును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకు అమలు చేస్తేనే సంపూర్ణ మద్దతిచ్చి బిల్లు ఆమోదానికి కేంద్రాన్ని ఒప్పిస్తామని చెప్పారు. కవితపై కేసులు ఎత్తేస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేస్తామంటూ సీఎం రమేశ్ ఎదుట కేటీఆర్ చేసిన ప్రతిపాదన ముమ్మాటికీ వాస్తవమేనన్నారు. అది తప్పని చెబుతున్న కేటీఆర్ కు బండి సవాల్ విసిరారు. "నేనే వేదిక ఏర్పాటు చేసి సీఎం రమేశ్ ను తీసుకొస్తా. డేట్, టైం ఫిక్స్ చేయ్. దమ్ముంటే చర్చకు రా. ఎవరిది తప్పో తేలుద్దాం" అని సవాల్ విసిరారు. ఆదివారం రోజున కరీంనగర్ లో జిల్లా ప్రధాని ఆసుపత్రిలో కేంద్ర నిధులతో నిర్మించిన 'క్రిటికల్ కేర్ బ్లాక్' భవనాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఆ భవనమంతా కలియ తిరిగి ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులతో సమావేశమై మౌలిక సదుపాయల కల్పన, సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... పూర్తి వివరాలిలా ఉన్నాయి...



#### 'క్రిటికల్ కేర్ బ్లాక్' నిధులన్నీ కేంద్రానివే...

ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్య, వైద్యా రంగాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నారు. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ.23 కోట్ల 75 లక్షల కేంద్ర నిధులతో 'క్రిటికల్ కేర్ బ్లాక్' నూతన భవనాన్ని నిర్మించాం. మౌలిక సదుపాయాలు కల్పించాం. ఈ భవనాన్ని ఈరోజు ప్రారంభించుకున్నాం.

## బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్

- తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందన్న కేటీఆర్
- విలీనం చేసే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- ఇది పసలేని వాదన అంటూ వ్యాఖ్యాలు





# జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు

- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- విజేతలకు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం

*ముల్కనూరు ప్రజా గ్రంథాలయం కథోత్సవం-2025 నమస్తే తెలంగాణ- ముల్కనూరు ప్రజా గ్రంథాలయం, ముల్కనూరు సాహితీ పీఠం సంయుక్తంగా జాతీయస్థాయి కథల పోటీల విజేతలు, కోడూరి రాజయ్య స్మారక క్విజ్ పోటీ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం*

**హనుమకొండ వెలుతురు జూలై 27:**
జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లోని అంచూరి ఫంక్షన్ హాలులో ముల్కనూరు ప్రజా గ్రంథాలయం కథోత్సవం-2025 నమస్తే తెలంగాణ- ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం, ముల్కనూర్ సాహితీ పీఠం సంయుక్తంగా జాతీయస్థాయి కథల పోటీల విజేతలు, కోడూరి రాజయ్య స్మారక క్విజ్ పోటీ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో సమాజంలో ఉన్నటువంటి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియాలంటే చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఇందుకు గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయం జ్ఞానానికి





ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు జూలై 27:

# కర్మభూమిలో ఎదగండి...
# జన్మభూమి కోసం నిలవండి

- సింగపూర్ లో తెలుగువారికి చంద్రబాబు పిలుపు
- సింగపూర్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- తెలుగు డయాస్పోరాతో భారీ కార్యక్రమం
- పెద్ద ఎత్తున హాజరైన తెలుగువారు
- ఉత్సాహంగా ప్రసంగించిన చంద్రబాబు



విదేశాల్లో స్థిరపడి... సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పొరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్ ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు.
ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాలను

# బీసీ డిక్లరేషన్ కాదు... ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్

- వైద్య, విద్యా రంగాలకు మోదీ అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది
- యూపీఏ తో పోలిస్తే మూడు రెట్ల నిధులు అధికంగా వైద్య రంగానికి కేటాయించిన మోదీ
- బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చివేత దుర్మార్గం
- జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల కోసమే పెద్దమ్మ గుడి కూల్చివేత
- 30 శాతం ముస్లిం ఓట్ల కోసం కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది
- తక్షణమే బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి
- లేనిపక్షంలో హిందువుల దమ్మేందో చూపిస్తాం
- బీజేపీలో బీఆర్ఎస్ చేరికపై సీఎం రమేశ్ చెప్పింది నిజమే
- అది తప్పని నిరూపించే దమ్ము కేటీఆర్ కు ఉందా?
- సీఎం రమేశ్ ను రప్పించి వేదిక ఏర్పాటు చేయిస్తా
- డేట్, టైం ఫిక్స్ చేసి చర్చకు రావాలని కేటీఆర్ కు సవాల్ విసురుతున్నా
- కుటుంబ, వారసత్వ పార్టీలకు బీజేపీ దూరం
- ప్రధాని మోదీ కూడా నిజామాబాద్ సభల ఇదే చెప్పారు
- అవినీతి, కుటుంబ పార్టీ అయిన బీఆర్ఎస్ ను విలీనం చేసుకునే ప్రసక్తే లేదు
- రాష్ట్రంలో బీఆర్ఎస్ పనైపోయింది
- బీఆర్ఎస్ ను నడపలేక కేసీఆర్ చేతులెత్తేశారు
- ఆ పార్టీ పూర్తిగా అవినీతి ఊబిలో కూరుకుపోయింది
- ఆ ఆక్రోశంతోనే కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు
- సీఎంను హౌలే అంటూ తిడుతున్నా స్పందించలేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలు
- సోషల్ మీడియా ద్వారా మోదీసహా బీజేపీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్నారు
- ఖబడ్దార్ కేటీఆర్... ఇకపై దుష్ప్రచారం చేస్తే అంతు చూస్తాం
- మా కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుకుంటారు





**డాక్టర్లు, సిబ్బంది నియామకం, సేవలందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే**

ఇకపై ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది నియామకం, మెయింటెన్స్ అంతా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది. వాటిని వెంటనే సమకూర్చి క్రిటికల్ కేర్ బ్లాక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నా. లేకుంటే ఇంత చేసి వృధా అయ్యే ప్రమాదముంది.

దురదృష్టమేమిటంటే రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల కాకపోవడంతో ఆసుపత్రుల్లో చాలా సేవలు మూలన పడ్డాయి. ఇకపై అట్లా చేయకుండా సకాలంలో నిధులు విడుదల చేసి సేవలకు అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నా.

**విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న మోదీ**

ఎందుకంటే విద్య, వైద్యం చాలా ముఖ్యం. అందుకే మోదీ ప్రభుత్వం ఈ రంగాలకు అత్యంత ప్రాముఖ్యనిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే దాదాపు విద్యా బడ్జెట్ ను డబుల్ చేశారు. ఇక వైద్య రంగం విషయానికొస్తే %ఖూూ% యుగంలో 2013 14లో (మాన్మోహన్ సింగ్ ప్రభుత్వం చివరి సంవత్సరం) కేంద్ర ఆరోగ్య బడ్జెట్ 37 వేల కోట్ల రూపాయలు మాత్రమే. కానీ మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో (2025 26) వైద్య రంగానికి కేటాయించిన బడ్జెట్ ఎంతో తెలుసా? 1 లక్షా 35 వేల కోట్ల రూపాయలు. అంటే దాదాపు 1 లక్ష కోట్లు పెరిగింది. ఈ ఒక్కటి చాలు.. మోదీ ప్రభుత్వానికి పేదలపట్ల, వారి ఆరోగ్యంపట్ల ఎంత శ్రద్ధ ఉంది అనేదానికంటే ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? మోదీ వచ్చాక ఆయుష్మాన్ భారత్ వంటి విప్లవాత్మకమైన పథకాలు తీసుకొచ్చాక ప్రజలపై భారం చాలా తగ్గింది. నూటికి 39 రూపాయల 40 పైసలు మాత్రమే భారం పడుతోంది. ఆయుష్మాన్ భారత్ కార్డులున్న వారికైతే 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందుతోంది.

వైద్య రంగంలో తీసుకువచ్చిన అభివృద్ధి, విప్లవాత్మక మార్పులు కూడా చాలా ఉన్నాయి. గత 11 ఏళ్లలో %ూ××మీ% (ఆలిండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) సంఖ్య 30కి పెరిగాయి. యూపీఏ పాలన నాటికి దేశవ్యాప్తంగా 7 మాత్రమే ఉండేవి. మోదీ పాలనలో 30కి పెరిగాయి. అంటే మోదీ వచ్చాక 23 ఎయిమ్స్ ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. అట్లాగే 2014 లో 387 ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు మాత్రమే ఉంటే...నేడు వాటిని రెట్టింపు (780) చేశారు. %వీదీదీూ% సీట్లు గతంలో 51 వేలు మాత్రమే ఉండేవి. మోదీ వచ్చాక మెడికల్ సీట్ల సంఖ్యను 1 లక్షా 18 వేలకు పెంచారు. గతంలో 31 వేల %ూ+% సీట్లు మాత్రమే ఉంటే నేడు 74 వేలకుపైగా సీట్లు అందుబాటులోకి తీసుకొచ్చారు.

**జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లిం ఓట్ల కోసమే పెద్దమ్మ గుడి కూల్చివేత**

ఇంకో విషయం ఏమిటంటే.. ప్రతి ఏటా బోనాల పండుగను నిర్వహించుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. హిందువులంటే అంత చులకనా? తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలి. నేనడుగుతున్నా... వేరే మతాలకు సంబంధించిన ప్రార్థనా మందిరాలను, మసీదులను కూల్చే దమ్ముందా? రోడ్డుకు అడ్డంగా ఎన్నో ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదు. ఆ పనిచేయకుండా నిత్యం పూజలందుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని ఎందుకు కూల్చివేశారు? త్వరలో జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి ఆ నియోజకవర్గంలో 30 శాతం ఓట్లున్న ఒక వర్గం వారిని సంతృప్తి పరిచేందుకు పెద్దమ్మ గుడిని కూల్చినట్లు అర్థమవుతోంది. ఖబడ్దార్... ఇది మంచి పద్ధతి కాదు. రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో హిందువుల దమ్మేందో చూపిస్తాం. 80 శాతం హిందూ ఓట్లను ఏకం చేస్తాం.

**కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కాదు... ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించారు. కానీ తీరా చూస్తే 32 శాతం మాత్రమే బీసీలకు, మిగిలిన 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే 27 శాతం రిజర్వేషన్లు బీసీలకు అందుతున్నాయి. అంటే బీసీలకు అదనంగా ఇచ్చే రిజర్వేషన్లు 5 శాతమైతే, ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యరు. అసలు దీనిని బీసీ డిక్లరేషన్ ఎట్లా అంటారు? ఇది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమే.

**బీసీ సంఘాలకు సిగ్గు లేదా?**

బీసీ రిజర్వేషన్లకు వంతపాడుతున్న బీసీ సంఘాల నేతలకు సిగ్గు లేదా? బీసీలకు అన్యాయం చేస్తుంటే ఏం చేస్తున్నారు? ఒక ప్లాన్ ప్రకారం తెలంగాణలో మెజారిటీ హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర చేస్తున్నారు. ఎందుకంటే ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసి.. హిందువులను మైనారిటీలుగా చేసే కుట్రకు కాంగ్రెస్ పాల్పడుతోంది. ఈ విషయంలో మా లైన్ క్లియర్ గా ఉంది. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మత రిజర్వేషన్లకు విరుద్ధం. మొదటి నుండి ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నాం. ఇకనైనా బీసీలకే 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తాం. లేనిపక్షంలో తప్పనిసరిగా ఈ బిల్లను అడ్డుకుని తీరుతాం. ఇట్లాంటి విష వృక్షాన్ని తెలంగాణలో అడ్డుకోకపోతే ఈ విష వృక్షం దేశమంతా విస్తరించే ప్రమాదముంది. తక్షణమే ముస్లిం రిజర్వేషన్లను తొలగించాలి. లేనిపక్షంలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పి తీరుతాం.

**బీసీ ముసుగులో ముస్లింలకే 100 శాతం రిజర్వేషన్లు అందించే కుట్ర**

50 శాతం రిజర్వేషన్ల గేట్లను బద్దలు కొట్టడం ద్వారా హిందుత్వాన్ని దెబ్బకొడతామంటూ మొన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పత్రికల్లో చూసిన. హిందువులంటే ఎంత ద్వేషమో ఆయన మాటల్లోనే అర్థమైతుంది. పేరుకేమో 42 శాతం బీసీల రిజర్వేషన్లు.... వాటిని దోచిపెట్టేదేమో ముస్లింలకు. దేశంలో 27 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలైతున్నయ్. గత స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన్రు. ఇగ కాంగ్రెసోళ్లు చేసిందేముంది? 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకే ఇచ్చేస్తే బీసీలకు ఇచ్చేదెంత 32 శాతమే కదా? ఈ లెక్కన చూస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలు 2 శాతం టిక్కెట్లను నష్టపోతున్నట్లే కదా? బీసీలకు నష్టం చేస్తున్నందుకు తెస్తున్న రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వాలా? రిజర్వేషన్ ఫలాలను ముస్లింలకు దోచిపెడుతున్నందుకు మద్దతివ్వాలా? ముస్లింలకు రిజర్వేషన్లు దోచిపెట్టేందుకు 50 శాతం రిజర్వేషన్ల కోటాను బద్దలు కొట్టి హిందుత్వాన్ని దెబ్బతీస్తానని రాహుల్ గాంధీ చెబుతున్నందుకు మద్దతివ్వాలా? తెలంగాణ సహా దేశ ప్రజలంతా ఆలోచించాలి. హిందువులంతా ఆలోచించాలని కోరుతున్నా.

రాహుల్ గాంధీ హిందుత్వ గురించి ఇంతకంటే ఏం మాట్లాడతారులే.. ఎందుకంటే ఆయన తల్లి క్రిస్టియన్. తాత ముస్లింల నుండి వేరుపడ్డ పార్శీ. ఇగ రాహుల్ ది ఏ మతమో మీకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే ఈ దేశం మీద హైందవ సంస్కృతి మీద అంతలా విషాన్ని గక్కుతున్నడు. కాంగ్రెస్ ను అడ్రస్ లేకుండా చేస్తున్న ఈ దేశ ప్రజల మీద రాహుల్ కు రోజురోజుకు ద్వేషం పెరుగుతోంది. అందుకే ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లు ఇచ్చి భారతదేశంలో హిందువులనే మైనారిటీలుగా మార్చే మహా కుట్రకు తెరదీసిండు. కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరుతున్నా.

**కాంగ్రెస్ ను ఖతం చేశారు... హిందుత్వను ధ్వంసం చేయడం నీ తరం కాదు**

ఇంకో విషయం చెప్పాలే. హిందుత్వాన్ని నాశనం చేయడం ప్రధానులుగా పనిచేసిన వాళ్ల అయ్య, నానమ్మ, తాత ముత్తాతల తరమే కాలే. బచ్చాగానివి నీతోని ఏమైతది? హిందుత్వని ఖతం చేయాలని అనుకున్న కాంగ్రెస్ పార్టీనే దేశ ప్రజలు ఖతం చేశారు. కేంద్రంలో అధికారంలోకి రాకుండా చేశారు. మొన్నటిదాకా ప్రతిపక్ష హోదా కూడా ఇయ్యలే. ఈ దేశంలోని 3 రాష్ట్రాలు మినహా ఆంధ్రా, తమిళనాడుసహా అన్ని రాష్ట్రాల ప్రజలు కాంగ్రెస్ ను తరిమి తరమికొట్టారు. అతి త్వరలో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ లోనూ కాంగ్రెస్ జెండాను ప్రజలు పీకేయబోతున్నరు. 'అవినీతి, కుటుంబ పార్టీ అయిన కాంగ్రెస్ ముక్త్ భారత్' బీజేపీ లక్ష్యం. మోదీగారి ఆధ్వర్యంలో దిగ్విజయంగా ఆ లక్ష్యం నెరవేరుతోంది. హిందుత్వను దెబ్బతీయడం సంగతి తరువాత. కాంగ్రెస్ జెండాను ఇటలీకి తరలిస్తావో..... మ్యూజియంలో భద్రంగా దాచుకుంటావో ఆలోచించుకో. బీజేపీలో రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన నాతోసహా చాలా మంది బీసీలున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీసీ. మోదీ కేబినెట్ లో 27 మంది బీసీలున్నారు. మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఎంత మంది బీసీలను ముఖ్యమంత్రులుగా చేశారో చెప్పే దమ్ముందా?

**రాహుల్ గాంధీ...నీది ఏ మతం? ఏ కులం?**

మోదీ కన్వర్టెడ్ బీసీ అంటున్న కాంగ్రెస్ నేతలారా... మోదీ కులం బీసీ అని కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తించి దశాబ్దాల క్రితమే చెప్పింది. పోనీ రాహుల్ గాంధీ ఏ జాతి వ్యక్తి? ఏ మతం, ఏ కులం వ్యక్తి? రాహుల్ తల్లి ఇటలీ క్రిస్టియన్. తాత ముస్లిం నుండి విడిపోయిన పార్శీ వ్యక్తి. మరి రాహుల్ ఏ మతమో చెప్పాలి.

**బీజేపీలో బీఆర్ఎస్ చేరిక ప్రతిపాదనలపై సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై...**

బీఆర్ఎస్ ను నడిపే సత్తా ఆ పార్టీకి లేదు. పూర్తిగా అవినీతి ఊబిలో కూరుకుపోయారు. అందుకే ఇట్లాంటి ప్రతిపాదనలు. సీఎం రమేశ్ చెప్పింది ముమ్మాటికీ వాస్తవం. మీకో విషయం ఏందంటే... కేటీఆర్ కు మొట్ట మొదట ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడానికి కేసీఆర్ నిరాకరించారు. ఎందుకంటే అక్కడ గెలిచే పరిస్థితి లేదు. కేకే మహేందర్ రెడ్డి గెలుస్తారని చెప్పిన కేసీఆర్ చెన్నాడి సుధాకర్ రావుకు టిక్కెట్ ఖాయం చేశారు. ఆ టైంలో ముడతల చెప్పు, రబ్బర్ చెప్పులతో సీఎం రమేశ్ వద్దకు పోతే... ఆయన ఇచ్చిన నిధులతోపాటు కేసీఆర్ ను కన్విన్స్ చేయడంవల్లే కేటీఆర్ కు టిక్కెట్ వచ్చింది. పోటీ చేసి గెలిచిండు. అట్లాంటి వ్యక్తి వేల కోట్లు ఎట్లా సంపాదించారో ప్రజలు గ్రహించాలి.

**బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ప్రతిపాదన నిజమే**

దీంతోపాటు బీజేపీది మొదటి నుండి సింగిల్ స్టాండ్ తోనే ఉంది. బీజేపీ కుటుంబ వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకం. అవినీతి పార్టీలకు బీజేపీ దూరం. మరి అయ్యా కొడుకు బిడ్డ అల్లుడుతో నడిచే కుటుంబ పార్టీ బీఆర్ఎస్. అవినీతి, అక్రమాలతో తెలంగాణను దోచుకున్న పార్టీ బీఆర్ఎస్. సంకుచిత రాజకీయాలతో ప్రజల మధ్య ద్వేషం పెంచి రాజకీయ లబ్ది పొందాలనుకునే పార్టీ బీఆర్ఎస్. అట్లాంటి పార్టీతో మేం ఎందుకు పెట్టుకుంటాం? సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీగారే గత ఎన్నికలకు ముందు నిజామాబాద్ వచ్చినప్పుడు కూడా ఇదే విషయం చెప్పారు కదా? "నా కొడుకును సీఎం చేస్తా. మీ ఆశీర్వాదం ఉండాలని కేసీఆర్ అడిగితే 'వారసత్వ రాజకీయాలను మేం వ్యతిరేకం. వాటిని ప్రోత్సహించను.' అని కరాఖండిగా చెప్పినట్లు మోదీగారే ప్రకటించారు కదా?

**కేటీఆర్... దమ్ముంటే చర్చకు రా**

సీఎం రమేశ్ కూడా ఇదే చెబుతున్నడు కదా? "కవితను జైలు నుండి విడిపిస్తే విలీనం చేస్తామని కేసీఆర్ కొడుకు ప్రతిపాదిస్తే... బీజేపీ ఒప్పుకోలేదు. అది జరగని పని. అవినీతి, కుటుంబ పార్టీ అయిన బీఆర్ఎస్ ను విలీనం చేసుకోవడమే ఉండదు"అని తేల్చి చెప్పారు కదా? సీఎం రమేశ్ చేసిన ఆరోపణలు అబద్ధమని చెబుతున్న కేటీఆర్ ను నేను సవాల్ చేస్తున్నా. "నేను వేదికను ఏర్పాటు చేస్తా. సీఎం రమేశ్ ను తీసుకొస్తా. ఆధారాలతోసహా వివరిస్తా. డేట్, టైం ఫిక్స్ చేయ్. దమ్ముంటే చర్చకు రా." అని కేటీఆర్ కు సవాల్ చేస్తున్నా.

**అవినీతి సొమ్ముతో కేటీఆర్ కు అహం ఎక్కువైంది**

కేటీఆర్ కు అహం తగ్గలేదు. ముఖ్యమంత్రి పదవికి కనీస గౌరవం ఇవ్వాలనే సోయి లేకుండా హౌలే, వాడు, నీ బొంద అని మాట్లాడుతున్నడు. కనీస సంస్కారం లేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నడు. కాంగ్రెసోళ్లకు సిగ్గు లేదు. చేతకాని దద్దమ్మలు వాళ్లు. కానీ ప్రధానిని, బీజేపీ నేతలను దూషిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. మా కార్యకర్తలే నీ సంగతి చూస్తారు. అడ్డగోలుగా సంపాదించిన సొమ్ముతో బలిసి సోషల్ మీడియా ద్వారా ఇష్టానుసారం రాయిస్తూ మాపై దుష్ప్రచారం చేస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదు. నేను హోంశాఖ సహాయ మంత్రిని. అయినా కేటీఆర్ హద్దులు దాటిపోయి వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వాళ్లను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని పిలుపునిస్తున్నా.

**బీజేపీ సింగిల్ గానే ఎన్నికల్లో పోటీ చేస్తుంది..**

తెలంగాణలో బీజేపీ స్వతహాగా పోటీ చేయబోతోంది. ప్రజలంతా బీజేపీవైపు ఉన్నారు. అందరికీ ఇచ్చారు అధికారం. ఈసారి బీజేపీకి ఇద్దాం అవకాశం అని ప్రజలంతా భావిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల్లో కూడా బీజేపీ అత్యధిక స్థానాలు గెలవబోతోంది. ఎందుకంటే గ్రామాల్లో నిధులు ఎవరిస్తున్నారు? కేంద్రమే ఇస్తోంది కదా? మరి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎందుకు ఓట్లు వేయాలి? ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరుతున్నా.

## బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్

తెలంగాణ ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుందని, తమ పార్టీని మరే ఇతర పార్టీలోనూ విలీనం చేసే ప్రశ్నే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ పై విధంగా స్పందించారు. బీఆర్ఎస్ విలీనం అనే అంశం పసలేని వాదన అని కొట్టిపారేశారు. రాజకీయ ఇరకాటంలో పడిన ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ లు ఈ విలీనం అంశాన్ని తీసుకువస్తుంటాయని విమర్శించారు. స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇప్పుడు విలీనం అంశం తెరపైకి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరూ కలిసి వస్తే తాను చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

## కర్మభూమిలో ఎదగండి... జన్మభూమి కోసం నిలవండి

మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిరపడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి గట్టిగా తెలుగులో మాట్లాడితే, అక్కడున్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే పోగయ్యే పరిస్థితి వచ్చేసింది. దప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. సత్య నాదెళ్ల లాంటి వాళ్లు మైక్రోసాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అందిస్తూ... మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్ లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు.

తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో.. ఆ దేశం వారికి కర్మభూమి... అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పని చేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళు మరువకూడదు. భారతదేశం... ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పనిచేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు... ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం... పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలుస్తాను" అని సీఎం చెప్పారు.

## జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు



వేదిక నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, ప్రజా గ్రంథాలయాలు ఏర్పాటు ద్వారా సమాజ నిర్మాణానికి అంకురార్పణ చేయాలన్నారు. గ్రంథాలయం సమాజానికి ఉపయోగపడాలన్నారు. నేటి సమాజంలో బంధాలు తగ్గిపోతున్నాయని అన్నారు. సమాజంలో చిన్న చిన్న కారణాల వల్ల అనేక అనర్థాల వరకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. విద్యను అందుకు పుచ్చుకున్న వారు జీవితంలో ఎదిగారని అన్నారు. విద్యకు ఎవరూ కూడా దూరంగా ఉండవద్దని, చుట్టూ ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. సామాజిక స్పృహ ను కలిగి ఉండాలని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ కథోత్సవానికి 470 కథలు రావడం గొప్ప విషయం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కథలు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో ముల్కనూరు ప్రజా గ్రంథాలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగు సాహిత్యానికి ముల్కనూరు వేదిక గా నిలవడం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాసులు మాట్లాడుతూ సొంత ఊరికి సహాయపడాలనే ఉద్దేశంతో పలువురుతో కలిసి ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 12లక్షలు గ్రంథాలయ అభివృద్ధికి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రంథాలయంలో చదువుకున్న వారిలో దాదాపు 30మంది వరకూ వివిధ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కథోత్సవానికి హాజరయ్యారని తెలిపారు. సాహిత్యానికి ముల్కనూర్ సాహితీ పీఠం పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కథోత్సవం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు యువతకు సూచించారు. ఇక్కడి యువత సివిల్స్ లో విజయం సాధించాలన్నారు. సాహిత్యం పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి సాహిత్యంలో ముల్కనూర్ ను మోడల్ గా తీసుకెళ్లాలని సూచించారు. తెలుగు వారంతా ఒక్కటే అనే విధంగా కథోత్సవ పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం పార్లమెంట్ లో గళమెత్తిన విషయం ఇంకా మనసులో నిలిచి ఉందని, తన జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ముల్కనూర్ సాహితీ రథచక్రం ముందుకు కదలాలని ఆకాంక్షించారు. సహకార సంఘం, డెయిరీ నిర్వహణ తో ఎంతో గుర్తింపును ముల్కనూర్ సాధించిందన్నారు. ములుకనూరు పేరు మొలకనూరు అని అన్నారు. సమాజంలో వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయని. అలాంటి వృద్ధులకు ప్రజా గ్రంథాలయం పొద్దుపొడుపు కావాలని ఆకాంక్షిచారు. ములుకనూరు ఎంతో గొప్ప ఊరు అని పేర్కొన్నారు. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు వంగ రవీందర్, కోశాధికారి లక్ష్మయ్య, ముల్కనూరు సాహితీ పీఠం కమిటీ ప్రతినిధులు, పలువురు కవులు రచయితలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేద్దాం





**హైదరాబాద్ వెలుతురు జూలై 27:** దేశంలో మొదటిసారిగా ఓబీసీ రిజర్వేషన్లు అమలైన రోజు ఆగస్టు 7 సందర్భంగా గోవాలో నిర్వహించే జాతీయ ఓబీసీ పదవ మహాసభకు రావాలని దారుసలం లోనీ ఎంఐఎం కార్యాలయంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ని, టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని వారి నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి ఆహ్వానించినట్లు రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ పేర్కొన్నారు. జాతీయ ఓబీసీ మహాసభకు 29 రాష్ట్రాల నుండి అన్ని పార్టీల నుంచి మరియు ఓబీసీ నాయకులు హాజరవుతున్నారని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు వారిని ఆహ్వానించిన వారిలో చిన్న శ్రీశైలం యాదవ్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ కనకాల శ్యామ్ కుర్మా నాగరాజు నరసింహ జాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ లోని సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం

- కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్





**హైదరాబాద్ వెలుతురు జూలై 27:** ఆదివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని స్ట్రీట్ నెంబర్ 11 లో ఉన్న అపార్ట్మెంట్ల సభ్యులతో డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ సమావేశం అవ్వడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వారు అక్కడున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందిని పిలిపించి అక్కడ పక్కన ఉన్న మట్టి కుప్పలను మరియు ట్రాఫిక్ పోలీస్ తో చర్చించి అక్కడ రోడ్డు మీద పార్కింగ్ ఉన్న బండ్లను తీపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, జాకి, జైస్వాల్, సాయి, సాఫ సతీష్, రామ్ కి ప్రతినిధి ప్రవీణ్ .

## లావణ్యకు కాంగ్రెస్ సర్కార్ అభయహస్తం

**- మాజీ సర్పంచ్‌కు ఇల్లు కేటాయించిన ప్రజా ప్రభుత్వం**

**- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేత ఇందిరాశోభన్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 27:** కేసీఆర్ పాలనలో ప్రజలకే కాదు, తన సొంత పార్టీ ప్రజాప్రతినిధులకు కూడా అరిగోస తప్పలేదని విమర్శించారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్. సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం మైసమ్మవాగుతండా మాజీ సర్పంచ్ సందేబోయిన లావణ్యకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణను తాము బంగారుమయం చేశామని గొప్పలు చెప్పుకునే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు తమ సొంత జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులను విస్మరించడం సిగ్గుచేటన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో స్థానిక ప్రజాప్రతినిధులంతా రోడ్డుమీద పడ్డారని ఇందిరాశోభన్ ఆరోపించారు. కాంగ్రెస్ సర్కార్ బడుగు బలహీన వర్గాలకే కాదు, ప్రజాప్రతినిధులకు కూడా అండగా ఉంటుందని ఆమె భరోసానిచ్చారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ కు చెందిన మాజీ సర్పంచ్ సందేబోయిన లావణ్య కోట్లాది రూపాయలు అప్పులు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేసింది. బిల్లులు రాకపోవడంతో తనకున్న పొలాన్ని, ఇల్లును కూడా అమ్మేసి స్థానిక పాఠశాలలో తలదాచుకుంటుందని తెలిసి.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆమెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు.

## అఖిల భారత 10వ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి

**- గోవా యూనివర్సిటీలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ గోడ పత్రికలను విడుదల చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు జూలై 27:** దేశంలో మొదటిసారిగా ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు ఆగస్టు 7వ తేదీన ప్రకటించిన సందర్భంగా గోవా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.గోవా యూనివర్సిటీలో జరిగే మహాసభకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేసి అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని,దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ గారికి పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ బీసీలపై సానుకూల దృక్పథం తో నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య,దోనేటి శేఖర్,మహేష్ కుమార్ హరి నవీన్ ఆదిత్య శివశంకర్ నాగరాజు చంటి అంజి రాజు లోకేష్ అఖిల్ శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ




**హైదరాబాద్ వెలుతురు జూలై 27:** కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఆగస్టు 2 న బొల్లగాని పుల్లయ్య వర్ధంతి రోజు ప్రారంభమై సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18 న ముగింపు చేస్తామని ఈ యాత్రలో గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం హైదరాబాదులో అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్రల సందర్భంగా ప్రమాద నివారణకు తీసుకోవలసిన చర్యలు, కాటమయ్య రక్షణ కవచం ప్రాధాన్యత, ఆరోగ్య సంరక్షణ, స్ఫూర్తిదాతల జీవిత విశేషాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957 లో 67 సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం, తొట్ల మల్సూర్ , బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టిఎఫ్ టీల ఏర్పాటు , చెట్టుపై గీత కార్మికునికె హక్కు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ తదితర సాధించుకోవడం జరిగిందన్నారు. కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్ కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారని ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయి. కల్లు తో పాటు నీరా మరియు తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంపు, సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని ఇచ్చిన తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని, హైదరాబాదులోని నీరా కేఫ్ ను టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం అన్నారు. పండుగలు జాతర లలో అమ్మవారలకు కల్లు సాక పోసిన తర్వాతనే కార్యక్రమం ప్రారంభిస్తారని అన్నారు. పసి బాలింతలకు తాపీయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. నాడు కంఠమహేశ్వరుడు తాటి వనాన్ని రాక్షసుల నుండి రక్షించాడని నేడు నరరూప రాక్షసుల నుండి వనాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య మరియు జనగాని రాజు గౌడ్, పొన్నం రాజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "దాశరథి - సినారెల సాహిత్య సమాలోచన సదస్సు"





**హైదరాబాద్ వెలుతురు జూలై 27:** విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాషా చైతన్య సమితి, తెలుగు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లావూరి విజయ సదస్సు సంచాలకులుగా దాశరథి సినారెల సాహిత్య సమాలోచన అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య పురుషోత్తం, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె. ప్రభు, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, ఆచార్య



కసిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగేశ్వరం శంకరం పాల్గొన్నారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య పురుషోత్తం గారు మాట్లాడుతూ.... యూపీఎస్సీ వాళ్లు నిర్వహించే సివిల్ సర్వీస్ లో కూడా తెలుగును ప్రత్యేకంగా తీసుకొని సివిల్స్ కు సెలెక్ట్ అయ్యే విధంగా పాఠ్యప్రణాళి సిద్ధపరిచి అమలు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఇద్దరు తెలంగాణ మహాకవుల గురించి సదస్సును ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని, ఈ సదస్సులకు ఉన్నత విద్యా మండలి ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. ప్రారంభ సభకు సభాధ్యక్షులుగా ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి గారు అధ్యక్షత వహించారు.ఇందులో 26 మంది సినారే,దాశరథిల సాహిత్యం పై పత్ర సమర్పణ చేశారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి మాట్లాడుతూ... సాహిత్య అకాడమీ ప్రతిరోజు తెలంగాణ సాహిత్యం మీద సభలు, సమావేశాలు నిర్వహిస్తూ పుస్తక ప్రచురణలకు తోడ్పడుతుందని, దాశరథి శతజయంతి సందర్భంగా తెలుగు భాషా చైతన్య సమితితో కలిసి 36 వారాలు నిర్విఘ్నంగా ఆన్లైన్ సమావేశాలు నిర్వహించామని, భవిష్యత్తులో ఇదేవిధంగా ఇతర కళాశాలలో, యూనివర్సిటీలలో నిర్వహిస్తామని అన్నారు.అదేవిధంగా సాయంత్రం జరిగిన కవి సమ్మేళనంలో 50 మంది పాల్గొన్న కవులు తమ కవితల్ని పటించారు. ముగింపు సమావేశం తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులుడాక్టర్ నందిని సిద్ధారెడ్డి ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ... దాశరథి ఆవేశంతో, సి.నారాయణరెడ్డి సమన్వయం తో ముందుకు వెళ్లారని, వీరితోపాటు సురవరం ప్రతాపరెడ్డి వట్టికోట ఆళ్వారు స్వామి కాళోజి నారాయణరావులు తెలంగాణ భాష,సాహిత్యం ,సంస్కృతిలో పరిరక్షణలో భాగమయ్యారని అన్నారు. అనంతరం ఈ సభలో పాల్గొన్న కవులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ జాతీయ సదస్సుకు సంచాలకులుగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.విజయ, రామకృష్ణ చంద్రమౌళి, గంటా మనోహర్ రెడ్డి,అర్ధచంద్ర ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, డా. రమాదేవి,డాక్టర్ వి కళ్యాణి, డాక్టర్ ఎడ్ల కల్లేష్, డాక్టర్ జయప్రకాష్, నక్క శ్రీనివాస్ యాదవ్, సీరం దాస్ శ్రీనివాస్ ,ప్రజ్ఞా రాజు, రాధాకుసుమ,పాలడుగు సరోజినీ దేవి, దాసోజు పద్మావతి, ఉరిమిళ్ళ సునంద తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హాకీకి మాయని మచ్చలా..

**- అంతా నా ఇష్టం అంటున్న రాష్ట్ర హాకీ కార్యదర్శి భీమ్ సింగ్.**

**- తెలంగాణ క్రీడాకారులకు తీరని అన్యాయం..**

**- తెలంగాణకు క్రీడాకారులకు మొండి చేయి..**

**- హాకీ ఇండియా నిబంధనలకు తూట్లు పొడుస్తున్న భీమ్ సింగ్.**

**- భీమ్ సింగ్ కు వ్యతిరేకంగా జిల్లా కార్యదర్శుల ఫిర్యాదులు..**

**- చర్యలు తీసుకోకుంటే హాకీ కనుమరుగయ్యే ప్రమాదం.**






**హైదరాబాద్ వెలుతురు జూలై 27:** మన దేశానికే వన్నెతెచ్చిన జాతీయ క్రీడ హాకీ కి మాయని మచ్చలా మారుతుంది తెలంగాణ రాష్ట్ర హాకీ కార్యదర్శి బీమ్ సింగ్ తీరు. ఏకంగా తెలంగాణ రాష్ట్రంలోనే హాకీ కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర హాకీ కార్యదర్శి భీమ్ సింగ్ తన ఇష్టా రీతిగా వ్యవహరిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా కేవలం కొంతమందికి మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రవర్తించడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది.

గతంలో తెలంగాణ హాకీ కార్యదర్శిగా పనిచేసిన ట్రిపుల్ ఒలంపియన్ ముఖేష్ కుమార్ కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల అసోసియేషన్ లో తన పదవికి రాజీనామా చేయడం అందరికీ తెలిసిందే. అనంతరం కార్యదర్శి పదవిని అలంకరించిన భీమ్ సింగ్ తన ఒంటెద్దు పోకడతో తెలంగాణ హాకీ కి తీవ్ర నష్టం కలుగజేస్తున్నట్లు పలువురు జిల్లా కార్యదర్శులు బాహాటంగానే విమర్శించడం గమనార్హం. గతంలో అంతర్ జిల్లా పోటీలను నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆయా జిల్లాల వారీగా ఎంపిక చేసి సదరు ఎంపికైన క్రీడాకారుల జాబితాను తెలంగాణ హాకీ గ్రూపులో ప్రకటించడం ఆనవాయితీగా ఉండేది కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితులకు తావు లేకుండా కనీసం అంతర్ జిల్లా పోటీల నిర్వహణ సంగతి పక్కన పెడితే నేరుగా ఎంపికలను నిర్వహించి ఎంపికైన క్రీడాకారుల జాబితాను సైతం ప్రకటించకుండా కేవలం ఎంపికైన క్రీడాకారుల సంబంధిత కార్యదర్శులకు ఫోన్ ద్వారా తెలియపరచడం విడ్డూరంగా ఉందని పలువురు కార్యదర్శులు క్రీడా అభిమానులు విమర్శిస్తున్నారు.

ప్రతి ఏడాది తెలంగాణ హాకీ సబ్ జూనియర్ సీనియర్ జూనియర్ వయసు విభాగాలలో బాల బాలికలకు ప్రత్యేకంగా అంతర్ జిల్లా పోటీలను నిర్వహించాల్సి ఉంటుంది. గత రెండు సంవత్సరాల నుంచి ఒకటి రెండు తప్ప అంతర్ జిల్లా పోటీల నిర్వహణ మచ్చుకైన కానరావడం లేదు. ఇందుకోసం హాకీ ఇండియా సైతం బడ్జెట్ కేటాయించినప్పటికీ వాటి వివరాలు కార్యనిర్వాహక సభ్యులకుసైతం తెలియని పరిస్థితి నెలకొంది. అసలు బడ్జెట్ వచ్చింది లేనిది కూడా తెలియకుండా గోప్యత పాటించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇక పోతే నేరుగా ఎంపిక నిర్వహించే క్రమంలో తెలంగాణ క్రీడాకారులకు తీరని అన్యాయం జరుగుతుంది. ఎంపిక ప్రక్రియ సమయంలో వేరే రాష్ట్ర క్రీడాకారులను నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసి) పేరున పాల్గొనేందుకు అవకాశం కల్పించడం వలన జట్టులో వారి సంఖ్య ఎక్కువగా ఉండటం స్థానిక క్రీడాకారులకు జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించే విషయంలో తీరని అన్యాయమే జరుగుతుంది. ఇందుకు ఉదాహరణ ఇటీవల జరిగిన జాతీయస్థాయి పోటీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆరుగురు క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడం చూస్తుంటే తెలంగాణ హాకీ రాష్ట్ర కార్యదర్శి ఏం నిర్వాకం చేస్తున్నారో అర్థం అవుతుంది.

### హాకీ ఇండియా నిబంధనలకు తూట్లు..

తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ హాకీ ఇండియా నిబంధనలను తుంగలో తొక్కి తమ సొంత ఎజెండాను మాత్రమే కొనసాగిస్తున్నారు భీమ్ సింగ్. వాస్తవానికి అంతర్ జిల్లా క్రీడా పోటీలను తప్పనిసరిగా నిర్వహించాలని క్రమం తప్పకుండా హాకీ అభివృద్ధికి సంబంధించిన విషయాలను చర్చించడానికి కార్యనిర్వాహక సభ్యులతో సమావేశం నిర్వహించాల్సి ఉండగా ఈ విషయాలను పూర్తిగా పక్కన పెట్టి రాష్ట్ర కార్యదర్శి భీమ్ సింగ్ ఒంటెద్దు పోకడలకు తెరలేపడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది.

హాకీ ఇండియా నుండి లభించే సహకారం ఆర్థిక లావాదేవీల పైన వివరణ సైతం ఇవ్వకపోవడం హాస్యాస్పదంగా ఉందని కార్యదర్శులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. దీనిపై



తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సైతం విచారణ చేపడితే ఎన్నో విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### జిల్లా కార్యదర్శుల మూకుమ్మడి ఫిర్యాదు..







గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అన్యాయాలను భరించలేక పలు జిల్లాల కార్యదర్శిలు మూకుమ్మడిగా హాకీ ఇండియాకు ఫిర్యాదు చేయడం పరిస్థితులు ఏ స్థితికి చేరాయో గమనించవచ్చు అంతర్ జిల్లా పోటీల నిర్వహణ పైన ఇతర రాష్ట్రాల క్రీడాకారులను ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయడం ఆర్థికపరమైన లావాదేవీల పైన వివరణ ఇవ్వకపోవడం సమావేశాలను నిర్వహించాలని కోరేంతవరకు నిర్వహించకపోవడం తదితర అంశాలపై జిల్లా కార్యదర్శులు హాకీ ఇండియాకు లేఖలు ఇప్పటికే రాయడం జరిగింది. హాకీ క్రీడపై మక్కువతో హాకీ క్రీడకు సహకరిస్తూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కొండ విజయ్ కుమార్ కు సైతం భీమ్ సింగ్ చేసేటటువంటి సొంత నిర్ణయాలు తెలియకపోవడం వల్ల రాష్ట్ర హాకీ క్రీడాకారులు నష్టపోతున్నారని కార్యదర్శులు వాపోతున్నారు. రాష్ట్ర కార్యదర్శి భీమ్ సింగ్ తెలంగాణ హాకీని తన సొంత ఎజెండాతో నడపడాన్ని పలువురు కార్యదర్శులు క్రీడాభిమానులు విమర్శించడం పైన ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సైతం తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని విచారణ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో హాకీ కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదు.

# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం

**- కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా**



**మంచాల వెలుతురు జులై 27:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు తవిటీ యాదయ్య ముదిరాజ్ కంబాలపల్లి బుగ్గరాములు అలువల లక్ష్మమ్మ ఇంటి స్థలాలలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించూ కోవటానికి ముగ్గులు పోశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా కాంగ్రెస్ పార్టీనాయకుడు ఆరుట్ల మాజీసర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా కలిసి మాట్లాడుతూ అనాడు పెద ప్రజల కోసం స్వర్గీయ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ గరీబ్ హటావో నినాదంతో పేద ప్రజల కోసం ఇండ్లు నిర్మించి పంపిణీ చేశారు అన్నారు అదే బాటలో స్వర్గీయ మాజీముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి పెదకుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పెద ప్రజలను ఆదుకున్నాడు అన్నారు నేడు అదేబాటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి పెద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయి అన్నారు ఇంక ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం కాంగ్రెస్ పార్టీ పాలన తెలంగాణ ప్రజలకు హేలనా అని అన్నారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి పెద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో ఆరుట్ల మాజీసర్పంచ్ ఆనంగల్ల యాదయ్య ఆరుట్ల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దాసరమోని రమేష్ ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహ గౌడ్ కంబాల పల్లి బుగ్గ రాములు బుట్టి కృష్ణ ముదిరాజ్ మార బుర్కమ్మ లక్ష్మణ్ నాయకులు అంతటి రాజు గౌడ్ మార సురేష్ బిర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్ లో ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించిన బిజెపి నేత జివి రమణ...



**కరీంనగర్ వెలుతురు జూలై 27:**
భారీ వర్షాల కారణంగా అశోక్ నగర్ డివిజన్లో పలు ప్రాంతాల్లోని చెట్లు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ఆదివారం రోజున స్థానిక బిజెపి నేత జివి రమణ చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు విద్యుత్ తీగలు కలిసిపోయే విధంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో జివి రమణ సంబంధిత ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ,మున్సిపల్ సిబ్బంది సహకారంతో చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. వర్షాలకు నేల కూలిన చెట్లను కూడా జివి రమణ ఈ సందర్భంగా తొలగించారు. ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించడం పట్ల డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పాల్వాయి సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సమ్మి గౌడ్



**కేసముద్రం వెలుతురు జూలై 27:**
కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి ఇటీవల మరణించగా విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి మృతుని భార్య పాల్వాయి సుజాత, కుమారుడు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంజీవరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎర్రం శెట్టి అశోక్,మునికుంట్ల కన్నయ్య, ఎదరబోయిన సూరయ్య, కొండపల్లి రాకేష్ రెడ్డి,గుడ్ల శ్రీనివాస్,పుల్ల కరుణాకర్, శీలం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎ.పి మాజీ సీఎం జగన్ పై..

**- ఇనుగుర్తి"బాబులాల్ నాయక్ "సిడి ఆవిష్కరణ..**



**ఇనుగుర్తి,వెలుతురు, జులై 27:**
ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాదయాత్ర కష్టాల పాలన పై మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన రైతు చికెన్ బజార్ షాపు నిర్వాహకులు బాబూలాల్ నాయక్ రూపొందించిన పాటల సిడిని ఆదివారం ఆవిష్కరించారు.ఎపి లోని గుంటూరులో జరిగిన వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో నాయక్ లిరిక్స్ అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ ద్వారా బాబుల్ తుమ్మ,కల్లం హరికృష్ణా రెడ్డి, నగేష్ గంగుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. బాబూలాల్ ను అభినందించారు.ఈ సందర్భంగా సిడి రూపకర్త బాబూలాల్ నాయక్ మాట్లాడుతూ.. సిడి ఆవిష్కరణతో జగన్ పై తనకు ఉన్న అభిమానానికి ఫలితం దక్కినట్లయిందని హర్షం వ్యక్తం చేశారు.

# ఊరి చివరి మనిషి' పుస్తకావిష్కరణ సభ

**హైదరాబాద్ వెలుతురు జూలై 27:**
ఆదివారం రోజున షోయబ్ హాల్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 గంటలకు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాతీయ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఇది జె. రాములు అనే ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన ఓ పోలీసు ఆఫీసర్ ఆత్మకథ. కులం కారణంగా పుట్టినప్పటి



నుండి ఎన్నో ఛాలెంజ్స్ ని ఎదురుకుంటూ, భవిష్యత్తుపై ఎన్నో కలలు కంటూ పెరిగిన వ్యక్తి, అని అనుకోకుండా ఓ రోజు కాలేజీలో జరిగిన ఓ సంఘటన మూలంగా అనుకున్న లక్ష్యాన్ని, కన్న కలని సాకారం చేసుకోలేక తప్పనిసరి పరిస్థితిలో పోలీస్ డిపార్ట్మెంట్ లో జాయిన్ అయిన ఓ వ్యక్తి జీవిత కథ



ఇది.అని ఈ దిక్కుకు తిరిగిన దారికి అడ్డంగా నిలబడే పెనుభూతం ఈ కుల వ్యవస్థ దీన్ని నాశనం చేయకుండా ఏమీ సాధించలేము అని అన్నారు కులం ప్రకృతికి విరుద్ధమైన ఒక వికృత వ్యవస్థ అని అన్నారు కులం కారణంగా అటు సమాజం నుండి, ఇటు తన పై అధికారుల నుండి ఎన్నో అవమానల్ని ఎదురుకుంటున్నప్పటికీ, నిజాయితీగా వున్న పాపానికి ఎన్నోసార్లు సస్పెండ్ అవుతూ కూడా ఎక్కడ ధైర్యాన్ని కోల్పోక, తన స్వాభిమానాన్ని తాకట్టు పెట్టకుండా, ఎక్కడా లొంగకుండా, ఎవరికీ బెదరక, ఏ ఒత్తిడికీ లొంగకుండా నిక్కచ్చిగా నిలబడటమే కాకుండా, ఒకప్పుడు ముంబై మహానగరాన్ని గడగడాలడించిన మాఫియా డాన్ దావుద్ ఇబ్రహీం మొదలూ ది మోస్ట్ వాంటెడ్ గోల్డ్ స్మాగ్లర్ ఆజి మస్తాన్ వరకూ అందరినీ ఎదుర్కొని తన సత్తా చూపించి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పార్చుకొన్న వ్యక్తి కథ ఇది. ప్రాణాలకి తెగించి, ఎన్నో కేసుల్ని చేధించిన వ్యక్తి తన పదవి విరమణ అనంతరం కుటుంబం నుండి ఎటువంటి ఇబ్బందుల్ని ఎదుర్కొన్నాడో చర్చించిన జీవిత కథ ఇది. రాములు గారు తన 75వ పుట్టినరోజు సందర్భంగా తన ఆత్మకథను డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించాలని భావించాడు ఇది 75 ఏళ్ల క్రితం పుట్టిన ఓ దళితుడి జీవిత కథ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను దాటలేక అవమానాలు ఆరోపణలు నిందలు మానసిక వేదనలు అడుగడుగునా అగుపిస్తాయి లంచగొండితనం అవినీతి, అశ్రీతపక్షపాతం ఆవహించుకున్న ఈ సందర్భంలో నిజాయితీకి నిలువెత్తుగా అధికారిగా రాములు గారు మనకు కనపడతాడు ఇది ఒక ఒడవని కథ ఇది ఒడవని ముచ్చట ఈ కథకు అప్పుడు నిషేధమే ఇప్పుడు నిషేధమే రాములుగారి వ్యక్తి గత జీవితం కాదు ఈ వ్యవస్థలోని ప్రతి దళితుడు జీవితం కళ్ళ ముందు ఉంచిన పుస్తకం ఈ 'ఊరి చివరి మనిషి' పుస్తకావిష్కరణ జరిగింది..ఈ కార్యక్రమంలో పుస్తక సమీక్ష విజ్ఞాన దర్శిని టి రమేష్ ప్రముఖ రచయిత డేవిడ్, గడ్డం సదానందం పుస్తకం రచయిత దియా విఘ్నేష్

# ఘనంగా బీరప్ప బోనాలు..

**మేడిపల్లి వెలుతురు జూలై 27:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో కురుమ సంఘం ఆద్వర్యంలో బీరప్ప బోనాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు బోనమెత్తి ఊరేగింపు నిర్వహించారు.బోనాల ఊరేగింపులో ఓగ్గు కళాకారులు డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు,పోతురాజుల విన్యాసాలు,యువకుల కేరింతలు





చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం శ్రావణ మాసంలో కురుమ సంప్రదాయమైన పసరు పిల్లలను అమ్మవారికి సమర్పించారు. తెలంగాణలో సంప్రదాయాలకు పుట్టినిల్లన్నారు. పిల్లపాపలు చల్లగుండాలని మొక్కులు తీర్చుకున్నారు.బీరప్ప స్వామికి భక్తి శ్రద్ధలతో భక్తులు,ప్రజాప్రతినిధులు పూజలు నిర్వహించారు.కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు. ఈకార్యక్రమంలో పెద్ద కురుమ వాసూరి రాము కురుమ,సారి కురుమ సానికె శశికుమార్ కురుమ,కురుమ సంఘం అధ్యక్షుడు జెన్నె దర్మయ్య కురుమ,ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ మైల నర్సింహ్మ కురుమ,కాంగ్రెస్ యువ నాయకుడు జెన్నె రాజు కురుమ,బండ బీరప్ప కురుమ,జోగు మల్లయ్య కురుమ,బెల్లపూరి మధు కురుమ,మరాటి మత్స్యగిరి కురుమ,జోగు సుధాకర్ కురుమ,మాల్ల కృష్ణ కురుమ,బడికె సోములు కురుమ,వాసూరి యాదగిరి కురుమ,కాటం స్వామి కురుమ,నకిర్త సోములు కురుమ,సోమరాజ్ కురుమ,సానికె యాదగిరి కురుమ,కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# కట్టరాంపూర్ గౌతమి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్, వెలుతురు జూలై 27:**
మాధవ సేవా సమితి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో స్థానిక కట్టరాంపూర్, గౌతమి నగర్‌లోని ఎస్సీ, ఎస్టీ బస్తీలో ఆదివారం





ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బస్తీలోని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు,అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు.ప్రస్తుతం వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, పరిసరాల పరిశుభ్రతపై స్థానిక నివాసితులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో మొత్తం 76 మంది తమ ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. కార్యక్రమం స్థానిక బస్తీ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది.ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రవర్తుల రమణాచార్యులు వైద్య బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సప్తఋషి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సురేష్, ఈఎన్ టి వైద్యులు డాక్టర్ లిఖిత, డాక్టర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో మాధవ సేవా సమితి అధ్యక్షులు సి ఎ నిరంజన్ చారి, కార్యదర్శి కామరపు ప్రసాద్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ గారు, స్వయంసేవక కార్యకర్తలు ముఖ్యపాత్ర వహించారు.



**- పూర్తయిన కీలక ఘట్టం...**

**- ఆగస్టులోపు ఉప్పల్ ఆర్వోబీ పనులు పూర్తి చేస్తామని రైల్వే శాఖ**

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ వార్నింగ్ ఎఫెక్ట్...**

**కరీంనగర్ వెలుతురు జూలై 27:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులకు మోక్షం కలిగింది. ఆర్వోబీ పనుల్లో కీలక ఘట్టమైన గడ్డర్ల బిగింపు పనులను రైల్వే శాఖ అధికారులు కొద్దిసేపటి క్రితం పూర్తి చేశారు. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో గడ్డర్లు బిగింపు పనులే అత్యంత ముఖ్యమైనవి. ఎందుకంటే ఈ గడ్డర్లు బిగించాలంటే ఆ రైల్వే లేన్ పై వెళ్లే రైళ్ల రాకపోకలను 3 నుండి 6 గంటల పాటు నిలిపివేయాల్సి ఉంది. దీంతోపాటు ఈ గడ్డర్లకు బిగింపుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేదు. చెన్నై నుండి తెప్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఆర్వోబీ పనులు గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల రైల్వే శాఖ అధికారులను పిలిపించుకుని ఉప్పల్ ఆర్వోబీ పనుల అంశంపై చర్చించారు. దశాబ్దకాలంగా ఉప్పల్ ఆర్వోబీ పనులు సాగడం లేదు. ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్లు మారినా, సీబీఐ విచారణ



జరిగినా... ఇంతవరకు ఆ పనులు ఎందుకు పూర్తి చేయడం లేదు? అసలు సమస్య ఏమిటి? అసెంబ్లీ ఎన్నికల తరువాత ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేస్తామని ఒకసారి, పార్లమెంట్ ఎన్నికల తరువాత పూర్తి చేసి ప్రారంభిస్తామని మరొకసారి రైల్వే శాఖ అధికారులు నాతో చెప్పారు. అదే విషయంపై ప్రజలకు హామీ ఇచ్చాను. అయినా ఇంతవరకు ఆ పనులే పూర్తి కాలేదు. అసలు సమస్య ఏమిటి? నెల రోజుల్లో ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెలలతో తానే దగ్గరుండి ఆర్వోబీని కూల్చివేయిస్తా. ఏం తమాషా చేస్తున్నారా? ప్రజలు ఇబ్బంది పడుతుంటే పట్టింపు లేనట్లు వ్యవహరిస్తారా?" అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై బండి సంజయ్ పలుమార్లు బహిరంగంగానే మాట్లాడారు.

ఈ నేపథ్యంలో దిగొచ్చిన రైల్వే శాఖ అధికారులు ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో గడ్డర్ల బిగింపు అత్యంత కీలకఘట్టమని చెప్పాను. రైల్వేలను 3 గంటలపాటు నిలిపివేసి ఆ రైల్వే లేన్ పై గడ్డర్లను బిగించాల్సి ఉందన్నారు. అందుకు అవసరమైన క్రేన్ రాష్ట్రంలో అందుబాటులో లేదని చెన్నై నుండి తెప్పించాల్సి ఉందని తెలిపారు. వెంటనే రైల్వే జీఎం, ఏజీఎంతో మాట్లాడిన కేంద్ర మంత్రి తక్షణమే చెన్నైయ్ నుండి క్రేన్ తెప్పించి రైళ్లను ఆపి యుద్ద ప్రాతిపదికన గడ్డర్లను బిగించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రైల్వే అధికారులు ఈరోజు ఉదయం చెన్నై నుండి క్రేన్ తెప్పించారు. దాదాపు మూడున్నర గంటలపాటు జమ్మికుంట ఉప్పల్ వైపు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. చెన్నై నుండి తెప్పించిన క్రేన్ తోపాటు అందుబాటులో ఉన్న మరో క్రేన్ సాయంతో గడ్డర్లను బిగింపు పనులు ప్రారంభించారు. మరికొద్దిసేపట్లో ఈ పనులు పూర్తి కానున్నాయి. ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కీలక ఘట్టం ముగిసినందున మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ఆగస్టు నెలాఖరులోపు ఆర్వోబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

# జర్నలిస్టులకు బీహార్ తరహాలో పెన్షన్ ఇవ్వాలి..

**- సీనియర్ జర్నలిస్ట్ వాసుదేవ గౌడ్.**

**నెల్లికుదురు, ఇనుగుర్తి, వెలుతురు జూలై 27:**
వర్కింగ్ జర్నలిస్టులందరికీ బీహార్ తరహాలో పెన్షన్లు ఇవ్వాలని సీనియర్ జర్నలిస్ట్ పంజాల వాసుదేవ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీహార్ సి.ఎం నితీష్ కుమార్ జర్నలిస్టులకు గతం నుంచి ఇచ్చిన 6 వేల పెన్షన్ కు మరో 9 వేలు పెంచి నెల నెల రూ.15వేల చొప్పున ఒక్కో విలేఖరికి ఇవ్వడం హర్షనీయమన్నారు. ఆదివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రంలో జర్నలిస్టు వృత్తి పట్ల ఆసక్తితో ఉంటూ ఎన్ని అవాంతరాలు ఎదురైనా కొనసాగుతున్నారని,ఈ క్రమంలో ఎంతోమంది ఒత్తిడిలకు గురై ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి



ప్రజలకు వారధులుగా ఉంటూ ప్రజా చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం వేతనాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ,కనీసం పెన్షన్ అయినా మంజూరు చేయాలని కోరారు.ఇందుకోసం ప్రెస్ అకాడమీ చొరవ చూపాలన్నారు.రాష్ట్రంలోని జర్నలిస్టు సంఘాలన్నీ బేషజాలకు పోకుండా ఏకమై ప్రభుత్వాన్ని ఒప్పించి జర్నలిస్టులకు ఊరట కలిగించాలన్నారు.ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

https://epaper.velthuru.com



# పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరుల అరెస్టు

**- వివరాలు వెల్లడించిన హద్నూర్ ఎస్ఐ సుజిత్...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 27:** సంగారెడ్డి జిల్లా హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న జూదరులను దాడులు నిర్వహించి పట్టుకొన్నట్లు హద్నూర్ ఎస్ఐ డి.సుజిత్ ఆదివారం సాయంత్రం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో వారు తెలిపిన తెలిపిన వివరాలు ... న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ గ్రామంలో హైదరాబాద్ పట్టణానికి చెందిన మాదాసు శివానంద యొక్క చెరుకు తోట మధ్యలో గల ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఐదుగురిని స్పాట్లో పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం పంచుల సమక్షంలో రూ. 17000 నగదును, ఐదు మొబైల్ ఫోన్లు, 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సుజిత్ మాట్లాడుతూ... ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసినా చట్టాన్ని అనుసరించి వారిపై తగిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. నేర నివారణలో ఇటువంటి సంఘటనలు, నేరాలు జరగకుండా పోలీసు వారికి ముందస్తు సమాచారం అందించగలరని హద్నూర్ పిఎస్ పరిధిలోని ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు.


# 70 ఏళ్ళ వ్యక్తి అదృశ్యం ... కేసు నమోదు

**- వివరాలు వెల్లడించిన గ్రామీణ ఎస్ఐ కాశీ నాథ్...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 27:** ఓ వృద్ధుడు అదృశ్యమైన కేసు నమోదైనట్లు జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ ఎం. కాశీ నాథ్ ఆదివారం సాయంత్రం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం... జహీరా బాద్ మునిసిపల్ పరిధిలోని రంజోల్ కు చెందిన బసంతపూర్ ఎల్లారెడ్డి తండ్రి బసంతపూర్ పెంటరెడ్డి (70) ఈ నెల 25న ఉదయం అందజ 10:30 గంటలకు ఇంట్లో నుండి తన కూతురు ఇంటికి వెళ్ళుతున్నానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. ఈమేరకు ఆయన కుమారుడు బసంతపూర్ రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. తప్పి పోయిన బసంతపూర్ ఎల్లారెడ్డి ఇంట్లో నుంచి వెళ్ళినప్పుడు తెల్లని ఫూల్ బనియన్, తెల్లని దోతి ధరించినాడని, అతని ఎత్తు 5.6' చామన చాయ రంగు కలదని ఎస్ఐ పేర్కొన్నారు. ఫొటోలోని వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్, సెల్: 8712661847. SI: 8712656764, CIP: 8712656731 నంబర్లకు సమాచారం ఇవ్వవలిసినదిగా ఎస్ఐ కాశీ నాథ్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్తూ కారు ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూలై 27:** నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం బ్రహ్మంగారికి నాలుగు కిలోమీటర్ల దూరంలో చెట్టును ఢీకొన్న కారు ఈ ఘటనలో అదే దారిలో వెళ్తున్న ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి శ్రీశైలం దైవ దర్శనానికి వెళుతూ ప్రమాదం జరిగింది కారులో అంతా యువకులే నిర్లక్ష్యంగా కారును నడుపుతూ రహదారి మూలమలుపు చూసుకోక కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది కారులో ఉన్న ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి అని తెలిపారు వారి చిరునామా తెలియాల్సి ఉంది ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా శతఘాతులను అచ్చంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి నట్లు ప్రయాణికులు తెలిపారు.

# సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రుల సమీక్ష

ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి , వ్యవసాయ శాఖ మంత్రి , ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీలు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలో కురుస్తున్న వర్షాల పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో తలెత్తుతున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, రైతులకు ఎరువుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, అభివృద్ధి పనుల నాణ్యత, రేషన్ కార్డుల పంపిణీ, వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై సమగ్రంగా చర్చించడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని అధికారులకు సూచించడం జరిగింది. అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు నిర్దేశిత గడువుల్లో పూర్తి కావాలని, రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ప్రజల జీవితాల్లో సంక్షేమ పథకాల ప్రభావం స్పష్టంగా కనిపించేలా చూడాలని, అధికారులు ఫీల్డ్‌లో ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గమనించి తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. అభివృద్ధి అనేది కేవలం కాగితాల మీద కాకుండా కంటికి కనిపించేలా ఉండాలి. ప్రతి కుటుంబం భద్రతగా, అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది.

# "పోలీసులు సామాజిక బాధ్యత"కవి సమ్మేళనం

## అలరించిన ఆధునిక భావకవి'శీలం'కవిత..




**ఇనుగుర్తి, వెలుతురు, జులై 27:** హైదరాబాదులో' పోలీసులు సామాజిక బాధ్యత' అంశంపై ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆధునిక భావకవి శీలం రాజిరెడ్డి రచించి ఆలపించిన కవిత అలరించింది. జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలంగాణ పోలీస్ శాఖ, జ్యోతి జాతీయ దిన పత్రిక ఆధ్వర్యంలో సంబంధిత సమ్మేళనం నిర్వహించారు.

సంఘంలో సింగం పోలీసు<br>
పోలీసు విధిలో<br>
హద్దుండదు పొద్దుండదు<br>
రేయింబవల్లు<br>
కంటి మీద కునుకుండదు.

నిధిలో నదిలో గదిలో<br>
ఆపద రూపం ఏదైనా<br>
ఎక్కడైనా !

ఆదుకునే ఆత్మ బంధువు పోలీసు. సమాజాన్ని,<br>
కంటి పాపలా చంటి పాపలా<br>
చూసే మీరే లేకుంటే<br>
సమాజంలో

శుద్ధి లేదు వృద్ధి లేదు<br>
"శాంతి" లేదు "కాంతి"లేదు.<br>
భ్రాంతి, భ్రమల బ్రతుకవుతుంది<br>
ప్రజలది.

కష్టం మీది... సుఖం మాది.<br>
చూపు మీది... దారి మాది<br>
నడక మీది .... నడత మాది.<br>
కాపు మీది ... దాపు మీది.<br>
ఎంత చేసినా.... కొంత<br>
నింద మీది... నిజం మీది.<br>
మీ రక్షణ లో బ్రతుకు మాది.

విధి నిర్వహణలో అమరులైన<br>
తెలంగాణ పోలీసు అమర వీరులకు<br>
కవితాంజలి.

జై తెలంగాణ<br>
జై తెలంగాణ పోలీసు<br>
జై జై తెలంగాణ పోలీసు.

# అక్కన్న పేట మండలంలో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్...












**అక్కన్నపేట వెలుతురు జూలై 27:** హుస్నాబాద్ నియోజకవర్గం లోని అక్కన్నపేట రైతు వేదికలో మండలానికి చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కాటమయ్య కిట్లు, స్టీల్ బ్యాంక్ సామాగ్రి ని ఆదివారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హేమావతి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ కామెంట్స్**

చాలాకాలంగా ఎదురుచుస్తున్న రేషన్ కార్డులను 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం అందిస్తుంది. అక్కన్నపేట మండలంలో ఇప్పటికే ఉన్న 2061రేషన్ కార్డులలో 4369 మందిని చేర్చడం జరిగింది. 1403 కొత్త కార్డులను మంజూరు చేయడం జరిగింది వీటిలో సభ్యులు 3032 మందిని ఉన్నారు. పాత పాత కార్డులో చేరిన వారు మరియు కొత్తగా మంజూరైన మొత్తం7401 మందికి ఒక్కొక్కరికి 6 కిలోలు చొప్పున రేషన్ అందిస్తాము. అక్కన్నపేట మండలానికి 519 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినం గత 10 ఏండ్లలో ఒక్క 2భక్ కూడా అక్కన్నపేట మండలంలో ప్రభుత్వంఇవ్వలేదు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులలో 200 కోట్ల ట్రిప్పులలో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలు 6800 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాలు చేశారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆపలేదు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం ఇచ్చినం, మహిళా సంఘాలకు సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు, బస్సులు, మహిళా శక్తి క్యాంటీన్లు, వడ్డీ లేని రుణాలు అందించాము. చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు మహిళలందరిని కోటీశ్వరులను చేస్తున్నాము. మహిళలు తీసుకునే వడ్డీలేని రుణాలకు ప్రభుత్వం వడ్డీ కడుతుంది. ఆరోగ్య ఇబ్బందులుంటే హైదరాబాద్ లో ఒక మనిషిని ఏర్పాటుచేసి వైద్య సేవలు అందిస్తున్నాం. ప్రైవేట్ హాస్పిటల్ ల్లలో చేయించుకున్న వైద్య బిల్లులకు మండలంలో 1 కోటి 56 లక్షల రూపాయల విలువైన 443 %జవీ=ఖీ% చెక్కులు అందిస్తున్నాము. ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వ్యాధి వస్తుంది. ప్రజల ఆరోగ్యం బాగుండాలనే ఉద్యేశంతో స్టీల్ బ్యాంక్ లు ఇస్తున్నాము. అక్కన్నపేటలో 12 సంఘాలకు ఈరోజు స్టీల్ బ్యాంకులను ఇస్తున్నాము. మిగతా 24 గ్రూపులకు మరో వారంలో స్టీల్ బ్యాంకులు అందిస్తాము. స్టీల్ సామాన్లు వాడండి క్యాన్సర్ లాంటి రోగాల వారిని ప్రజలను రక్షించాల్సిన బాధ్యత మహిళా సంఘాలదే. రేగొండ, గోవర్ధనగిరి నీ హుస్నాబాద్ లోకి మార్చడానికి %జజూూా% లో ప్రయత్నిస్తున్నాను. ప్రతీ ఇంట్లో తులసి, జమ, మునగ, నిమ్మా, కరివేపా మొక్కలను పెట్టుకోవాలి. ప్రజలకు ఆరోగ్యాన్ని పంచె నాటుకోళ్లను పెంచుకోండి. వాటికీ మార్కెటింగ్ కల్పించే భాధ్యత నాది.

**జిల్లా కలెక్టర్ కే. హైమవతి కామెంట్స్ :-**

పేద ప్రజలు చాలా కాలంగాఎదురు చూస్తున్న సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇళ్లతో తీరుతుంది. మళ్ళీ మళ్ళీ ఇలాంటి అవకాశం రాదు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలి. మండలానికి 1403 రేషన్ కార్డులు మంజూరైనాయి. పాత కార్డులలో 3032 పేర్లు కొత్తగా చేరాయి. మొత్తం 7401 మందికి కొత్తగా రేషన్ సరఫరా చేస్తాము. వడ్డీలేని రుణాలు, కాటమయ్య రక్షణ కిట్లు, స్టీల్ బ్యాంక్ ను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి.



# ఆధ్యాత్మిక మార్గంలో తమకు తామే సాటి



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 27 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తా వద్ద ఇటీవల నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ప్రతి సోమవారం, బుధవారం, శనివారం హనుమాన్ చాలీసా పారాయణం,గీతా పారాయణం తదితర కార్యక్రమాల నిర్వహణకు గుండు శివ కుమార్,గోస్కె శ్రీనివాస్,బాయిని శ్రీనివాస్ తమదైన శైలిలో ముందుంటారు. భక్తులలో భక్తి భావం, దైవచింతన పెంపొందించడానికి వీరు తీసుకుంటున్న చొరువకు ప్రత్యేకంగా పద్మశాలి సంఘం సభ్యులు అభినందనలు తెలియజేస్తూ, ఇంకా జీవితంలో వీరు అత్యున్నత స్థానాలకి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.



నారాయణఖేడ్ మండల పరిధిలోని సత్తేగామ గ్రామానికి చెందిన బాయిని శ్రీనివాస్ గ్రామ ప్రజలకు డిజిటల్ బ్యాంక్ పైన అవగాహన కల్పించడంతోపాటు బ్యాంకు సర్వీస్ ల వినియోగంపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత సంబంధించి యువకులతో కలిసి అనేక కార్యక్రమాలు చేపడుతూ పై విస్తారమైన అవగాహనను ప్రజల ముందుకు తీసుకెళ్తుంటారు. గ్రామంలో ఆర్థిక, రాజకీయ చైతన్యం తీసుకురావడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్నల్ని పొందుతున్నారు.

**-బాయిని శ్రీనివాస్**<br>
**సామాజిక కార్యకర్త**



రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన గోస్కె శ్రీనివాస్ గత ఏడేళ్ల క్రితం నారాయణఖేడ్ పట్టణానికి వచ్చి ఒక స్కూల్ లో గెస్ట్ టీచర్ గా,రిపోర్టర్ గా,పబ్లిక్ మోటివేషనల్ స్పీకర్ గా పనిచేస్తూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు.తన కలంతో అనేక సమస్యలను పరిష్కరిస్తూ,విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతోపాటు తమ లక్ష్యాలని చేరుకునేలా మార్గ నిర్దేశం చేస్తూ,అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందుతున్నారు.యువత ఆధ్యాత్మిక దైవ చింతనను పెంచుకుని సన్మార్గంలో నడిచి తమ జీవిత లక్ష్యాలను సాధించుకోవాలని చెప్పారు.

**- గోస్కె శ్రీనివాస్**<br>
**రిపోర్టర్**

## బహుముఖ ప్రజ్ఞాశాలీలు ఈ పద్మశాలీలు



నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ప్రముఖ లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ తనదైన శైలిలో పార్ట్ టైం ఆర్ట్ టీచర్ గా కొనసాగుతూ వివిధ పండుగలు, ప్రాముఖ్యమైన రోజులు, ఉన్నతమైన వ్యక్తుల బర్త్ డే ల సందర్భంగా రావి ఆకుపై వాళ్ళ చిత్రాలను వేస్తూ ఆయా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడానికి దోహదపడుతూ శబాష్ అనిపిస్తున్నాడు.హిందూ హైందవ సనాతన ధర్మాన్ని కాపాడుతూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.బాపు చిత్రకళా పురస్కారం -హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్,బంగారు బతుకమ్మ అవార్డు,సామ్రాట్ సామ్రాజ్ఞా బిరుదు,సద్గురు పురస్కారం స్టేట్ అవార్డ్.ఉత్తమ చిత్రకారుడు, ఇండియన్ ఐకాన్ అవార్డు తదితర అవార్డులను గుండు శివకుమార్ పొందారు.

**- గుండు శివ కుమార్**<br>
**లీఫ్ ఆర్టిస్ట్**

## టియుడబ్ల్యూ జె(ఐజేయు) చారకొండ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**- మండల అధ్యక్షులుగా పగడాల ఆంజనేయులు(సూర్య)**



**వెలుతురు, కల్వకుర్తి జులై 27 :**
నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం టి యు డబ్ల్యూ జే (ఐజేయు) నూతన జర్నలిస్ట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. ఆదివారం చారకొండ మండల కేంద్రంలోని టీయూడబ్ల్యూజే (ఐజేయు) నూతన జర్నలిస్టు కమిటీని నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్ను కోవడం జరిగింది. చారకొండ మండల అధ్యక్షులుగా పగడాల ఆంజనేయులు (సూర్య), ఉపాధ్యక్షులు పల్లె వెంకట య్య(మనం), ప్రధానకార్యదర్శి ఎర్ర రామకృష్ణ(జనంసాక్షి),కోశాధికారి నల్లకిర ణ్ (నవతెలంగాణ), కార్యవర్గసభ్యులు చిలికేశ్వరం చరణ్ రామస్వామి (తెలంగా ణ పత్రిక), మరో ఇద్దరిని కార్యవర్గ సభ్య లుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మా ట్లాడుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) కమిటీ పిలుపు మేరకు మాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని జర్నలిస్టుల సమస్యల కొరకు పోరాడుతామని ఈ సందర్భంగా అన్నా రు. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చేకూరి శ్రీని వాస్, సీనియర్ జర్నలిస్టులు మోహన్, పాశం యాదగిరి,జిల్లా ఈసీ మెంబర్ అక్కి శ్రీనివాస్ గౌడ్(సాక్షి చారకొండ), చారకొండ జర్నలిస్టులు వెంకటయ్య గౌడ్(దిశ), సామల శ్రీనివాసులు(మన తెలంగాణ) పాల్గొన్నారు. అనంతరం నూ తన కార్యవర్గాన్ని, సమావేశంలో పాల్గొ న్న ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

## ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

**- సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1,02,580 క్యూసెక్కుల వరద నీరు**

**- ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,13,115 క్యూసెక్కులు**

**- నీటిని దిగువకు విడుదల**



**నాగర్ కర్నూల్ వెలుతురు జూలై 27:**
కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో నీటి ప్రవాహం పెరిగింది. తద్వారా సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తోంది. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంకు 1,02,580 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,13,115 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక గేటు ద్వారా 26,698 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,102 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుతం 882 అడుగుల నీటిమట్టం ఉంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. ప్రస్తుతం ప్రాజెక్టులో 198.81 టీఎంసీలు నీరు నిల్వ ఉంది.

## ఇందిర మహిళ శక్తి సంబరాలు

**- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 27**
బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల లో గల తిరుమల హిల్స్ ఆర్పి గార్డెన్ లో ఇందిర మహిళ శక్తి జరుపుకున్న సంబరాలలో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బెల్లంపల్లి పట్టణంలోని తిరుమల హిల్స్ ఆర్పి గార్డెన్లో మహిళా శక్తి సంబరాలు నిర్వహించి బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని బెల్లంపల్లి మండల్, నెన్నల్, కన్నెపల్లి, భీమిని, వేమనపల్లి, తాండూర్, కాసిపేట మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సెల్ఫ్ ఆధ్వర్యంలో వడ్డులేని రుణాలు, బ్యాంకు లింకేజీ, ప్రమాద బీమా, రుణబీమా, మహిళా సంఘాల ద్వారా నడుపుతున్న ఆర్టీసీ బస్సుకు అద్దె చెల్లింపులు, నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి నిరుపేద ప్రజలకు రేషన్ కార్డులు పంపిణీ చేసినారు మహిళలకు వడ్డీ లేని రుణాలను చెక్కులు అందజేసి నల్లూరు మహిళా సభ్యురాలు మరణించితే వారి కుటుంబానికి భీమ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. మహిళా సంక్షేమానికి కోసం పెద్దపీట వేసి నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని అనేక కార్యక్రమంలో అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం నుండి మహిళలకు మహిళా సమైక్యతర పెట్రోల్ బంకులు ఎలక్ట్రానిక్ బస్సులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరాగాంధీ లాంటి శక్తివంతమైన మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళ సాధికారత, పేదలకు న్యాయం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ముందుగా మహిళలు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికి తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనది బతుకమ్మతో నిర్వహించి మహిళలతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ పాటలకు నృత్య ప్రదర్శన చేశారు అనంతరం మంజూరు చేసిన మొత్తం: రూ. 643.79 లక్షలు ఈ కార్యక్రమంలో DRDA కిషన్ , DPM స్వర్ణలత , ప్రజాప్రతి నిధులు, మహిళ స్వయం సహాయక సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభను విజయవంతం చేయాలి

**- ముఖ్య అతిథిగా హాజరుకాన్నున మందకృష్ణ మాదిగ...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 27:**
వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సంగారెడ్డి జిల్లా సన్నాహక సభకు 28న సంగారెడ్డికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక సందర్భంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ స్థానిక అతిథి గృహం ముందు ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అబ్రహం మాదిగ ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు , రాయికోటి నరసింహులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెన్షన్ దారుల సంక్షేమం పట్ల అధికార పక్షానికి , ప్రతి పక్షానికి అవగింజంత చిత్తశుద్ధి కూడా లేదని అన్నారు. అధికార కాంగ్రెస్ పక్షం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం లేదని, ప్రతిపక్షం పెన్షన్ పెంచాలని ప్రభుత్వాన్ని అడుగడం లేదని అన్నారు. ఇలాంటి సందర్భంలో యాభై లక్షల మందిగా ఉన్న వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులు, ఇతర పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. ఈ పోరాటం ఉధృత రూపం దాల్చకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో పాటు నిస్సహాయక స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పాపం తాకుతుందని అన్నారు. దాని ఫలితం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉంటుందని అన్నారు. చేయూత పెన్షన్ పరిధిలో ఉన్న అన్ని రకాల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ రేపు 28వ తేదీన పట్టణంలో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల సంగారెడ్డి జిల్లా సన్నాహక సభను నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ రాబోతున్నారని అన్నారు. కనుక జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని గ్రామాల నుండి పెన్షన్ దారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో... జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, నిర్మల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మొగుడంపల్లి ఇంచార్జ్, రాజు మాదిగ, మున్ని భాయ్, ప్రదీప్ మాదిగ, ప్రశాంత్ మాదిగ లు పాల్గొన్నారు.

## అచ్చంపేట రూరల్ మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల

**- భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు**

**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూలై 27:**
అచ్చంపేట పట్టణంలోని మాజీ పార్లమెంటు సభ్యులు 10



గంటల రాములు నివాసంలో మండల అధ్యక్షురాలు కాత్రావత్ జ్యోతి అధ్యక్షతన అచ్చంపేట రూరల్ స్థానిక ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల స్థానిక ఎన్నికల ప్రభారి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు హాజరై మాట్లాడుతూ రాబోయే జెడ్పిటిసి, ఎంపీటీసీ స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం అని అన్నారు.మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన బీజేపీ పార్టీ పైనే ఉన్నాయని అందుకు మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి భాజాప పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని సూచించారు. ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారు ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తే వారిలో ఒకరిగా కలిసిపోవాలి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది మన గెలుపు మన పార్టీ గెలుపు మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అహర్నిశలు కష్టపడి మన ఐక్యత మన బలం మనం కష్టపడితే విజయం మనదే అన్నారు. ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం ఎన్నికల్లో మనం సత్తా చాటుదాం రానున్న రోజుల్లో జెడ్పిటిసి,ఎంపీటీసీ ఎలక్షన్లో పెద్ద ఎత్తున విజయం సాధించి తీరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు కమల, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముక్తాల రేణయ్య మాజీ మండల అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు జిల్లా



సోషల్ మీడియా కన్వీనర్ అఖిల్ రెడ్డి జిల్లా గిరిజన మోర్చా నాయకులు పత్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.




నిర్మల్ హాట్టహాసంగా ప్రారంభమైన డివిజన్ మరియు మండల అధ్యక్షుల ప్రశిక్షణ తరగతులు హాజరైన ఎంపీ గోడం నగేష్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,ముధోల్ ఎంఎల్ఏ రామ రావు పటేల్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ.లి. నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల,కామారెడ్డి, మంచిర్యాల, కొమురం భీం, అదిలాబాద్ జిల్లాల డివిజన్ మరియు మండల అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరం శనివారం నిర్మల్ లోని దివ్య గార్డెన్ లో హట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎంఎల్ఏ రామ రావు పటేల్, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్, నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి,ప్రశిక్షణ తరగతులను ప్రారంభించారు.నేతలు ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.

**నిర్మల్ జూలై 27 వెలుతురు :**



## మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 27**
ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఆర్. పి. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన



దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ -సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మండలంలో 1 వేయి 509 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 2 వేల 806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రస్తుతం 70 శాతం మంది విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థుల హాజరు శాతాన్ని 100 శాతానికి పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 3 వేల నుండి 3 వేల 500 మంది విద్యార్థులు పాఠశాలలలో చేరుతుండగా, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది పిల్లలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతున్నామని, స్వయం సహాయక సంఘాల మహిళలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హాల్ ను స్వయం సహాయక సంఘాల సభ్యులు అవసరం మేరకు వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే మహిళా శక్తి భవన్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెల్లంపల్లిలో 25 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024- 25 సంవత్సరానికి గాను 6.76 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు, రుణభీమా పథకంలో 13 మందికి 30.17 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 4 మందికి 40 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీ నిధి పథకంలో 16.49 కోట్ల రూపాలు లక్ష్యం కాగా 6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో బెల్లంపల్లిలోని 47 వేల 500 మంది రైతుల ఖాతాలను 70 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో 32 వేల 891 మందికి లబ్ధి చేకూరిందని, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు పథకం కొరకు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4 వేల 565 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలుచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించి ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం చెక్కులు, రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు స్వయం సహాయక సంఘాల మహిళల చే ఏర్పాటు చేసిన వివిధ వంటకాల స్టాల్స్ ను పరిశీలించారు. తదనంతరం జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి మండల కేంద్రంలోని 100 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.